www.prajasakti.com


ప్రజాశక్తి

ఆదివారం 28 జులై 2024 | 5 | ఏలూరు



5,310 క్యూసెక్కుల జలాలు విడుదల

ప్రజాశక్తి - పోలవరం



పట్టిసీమ నుంచి విడుదలవుతున్న జలాలు

పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి పోలవరం ప్రాజెక్టు కుడి కాలువకు 5,310 క్యూసెక్కుల జలాలు విడుదల చేసినట్లు ఆ పథకం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు పెద్దిరాజు శనివారం తెలిపారు. గత నెల 14వ తేదీ నుంచి ఇప్పటివరకు 7.7044 టిఎంసిల నీటిని కృష్ణా డెల్టాకు విడుదల చేసినట్లు డిఇ తెలిపారు. గోదావరి నీటిమట్టం 23.432 మీటర్లకు పైబడి ఉందని 15 మోటార్లు 15 పంపులతో నీటి విడుదల చేశామని తెలిపారు. సాగునీటి అవసరతను బట్టి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అదనపు పంపులు, మోటార్లతో నీటి పంపిణీ చేస్తామని తెలిపారు.

మళ్లీ గోదావరి ఉగ్రరూపం

భద్రాచలం వద్ద 53 అడుగులు దాటిన నీటిమట్టం

కొనసాగుతున్న మూడో ప్రమాద హెచ్చరిక

కుక్కునూరు, వేలేరుపాడు మండలాలను చుట్టుముట్టిన వరద

రోడ్లపైకి వరద చేరడంతో రాకపోకలు బంద్

మరికొన్ని గ్రామాల ప్రజలు పునరావాస కేంద్రాలకు



క్షీరవల్లి-వింజరం గ్రామాల మధ్య నీటమునిగిన రహదారి

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

గోదావరి మళ్లీ ఉగ్రరూపం దాల్చింది. గంటగంటకూ వరద ఉధృతి పెరుగుతుండటంతో విలీన మండలాలైన కుక్కునూరు, వేలేరుపాడు ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. శనివారం సాయంత్రానికి భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 53 అడుగులు దాటేసింది. దీంతో మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. పోలవరం ప్రాజెక్టు ఎగువ కాపర్ డ్యామ్ వద్ద నీటిమట్టం 33.400 మీటర్లకు చేరింది. దీంతో 11.65 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. వరద ఉధృతి పెరగడంతో ప్రధాన రహదారులపైకి నీరు చేరుతోంది. దీంతో చాలా గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. కుక్కునూరు-భద్రాచలం ప్రధాన రహదారిపైకి వరద నీరు చేరడంతో భద్రాచలం వెళ్లే బస్సులను నిలిపివేశారు. బూర్గంపాడు-వేలేరు, వేలేరు-వెంకటాపురం, వింజరం-చీరవల్లితోపాటు ఇతర గ్రామాల మధ్య రహదారులపైకి వరద నీరు చేరడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. వరదనీరు గ్రామాలను చుట్టుముట్టడంతో కుక్కునూరు మండలంలోని ఎల్లప్పగూడెం, బాపన్నగూడెం, బెస్తగూడెం ఎస్‌సి కాలనీ ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలొచ్చారు. వేలేరుపాడు మండలంలో కొయిదా వంటి అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గోదావరి నీటిమట్టం 55 అడుగులకు చేరితే కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో దాదాపు 35 గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించక తప్పదు. 2023 జులైలో వచ్చిన వరదలకు భద్రాచలం వద్ద నీటిమట్టం 56.1 అడుగులకు చేరడంతో అప్పట్లో దాదాపు 13 వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. 1976 నుంచి ఇప్పటి వరకూ అత్యధికంగా భద్రాచలం వద్ద 2022లో 71.3 అడుగులకు నీటిమట్టం చేరింది. దీంతో కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో వంద గ్రామాలకుపైగా నీట మునిగాయి. ఇళ్ల పైకప్పుల పైనుంచి వరద నీరు ప్రవహించింది. 20 వేల కుటుంబాలకుపైగా సర్వంకోల్పోయి కట్టుబట్టలతో రోడ్డున పడ్డారు. ఇళ్లు, సామాన్లు సర్వం దెబ్బతిన్నాయి. నెలలు తరబడి పునరావాస కేంద్రాల్లోనే గడపాల్సి వచ్చింది. తాగునీటి కోసం జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గోదావరి వరద తగ్గినట్లే తగ్గి పెరుగుతుండటంతో 2022 గోదావరి వరదలను జనం గుర్తుకు తెచ్చుకుని ఆందోళన చెందుతున్నారు. దీంతో ముందుగానే గ్రామాలను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

వరద సాయంపై ఎందుకీ అలసత్వం

గోదావరి వరద ఉధృతికి పునరావాస కేంద్రాలకు చేరుతున్న, వరద ప్రభావంతో కొండలు, గుట్టలపైకి చేరిన వారికి వరద సాయం అందడంలో కొంత అలసత్వం కొనసాగుతోంది. జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలు ఇస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పూర్తిగా అందకపోవడంపై వరద బాధితులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పునరావాస కేంద్రాలకు చేరి వారం రోజులవుతున్నా శనివారం సైతం బియ్యం అందజేత పూర్తి కాలేదు. వరద పెరుగుతున్న నేపథ్యంలో పునరావాస కేంద్రాలకు మరికొన్ని గ్రామాలు తరలొచ్చే పరిస్థితి ఉంది. వరద సాయం అందజేతలో అధికారులు మరింత అప్రమత్తంగా ఉంటేనే బాధితులకు పస్తులు తప్పుతాయి.

భద్రాచలం-కుక్కునూరు నడుమ నిలిచిన రాకపోకలు

భయాందోళనలో కుక్కునూరు, వేలేరుపాడు మండలాల ప్రజలు



పోలవరం వద్ద పెరిగిన నీటిమట్టం

ప్రజాశక్తి - కుక్కునూరు రూరల్

పది రోజులుగా పెరుగుతూ తగ్గుతూ దోబూచులాడుతున్న గోదావరి వరద శనివారం ఉగ్రరూపం దాల్చింది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరికి వరద పోటెత్తుతోంది. ఇప్పటికే పది రోజులుగా కుక్కునూరు-దాచారం, ముత్యాలంపాడు-వింజరం, సీతారామ నగరం-వేలేరు మధ్య ప్రధాన రహదారులపైకి వరద నీరు చేరడంతో 25 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భద్రాచలంలో శుక్రవారం సాయంత్రం 48 అడుగులు ఉన్న గోదావరి శనివారం నాటికి 53 అడుగులకు దాటి ప్రమాదకర స్థాయికి చేరుకుంది. దీంతో అధికారులు మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. గోదావరి వరద మండలాన్ని చుట్టుముట్టి వరద అంతకంతకూ పెరుగుతుండటంతో మండలంలో చీరవల్లి- వింజరం, ఎల్లప్ప గూడెం- ఉప్పేరు, వేలేరు- వెంకటాపురం, వేలేరు- బూర్గంపాడు ప్రధాన రహదారులపైకి వరద నీరు చేరి ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ఆయా గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. ప్రధాన రహదారులను వరద నీరు ముంచెత్తడంతో కుక్కునూరు- భద్రాచలం మధ్య రాకపోకలు నిలిచాయి. దీంతో ఆర్‌టిసి బస్సులు, ప్రయివేటు వాహనాలు, రవాణా వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. దీంతో రోగులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. వరద పెరుగుతుండటంతో ఎల్లప్పగూడెం గ్రామ స్తులు ఎత్తైన ప్రాంతానికి, కొండిన్యముక్తి, బాపనగూడెం గ్రామస్తులు మర్రిపాడు పునరావాస కేంద్రానికి, కుక్కునూరు ఎ-బ్లాక్‌కి చెందిన వరద బాధితులను కివ్వాక పునరావాస కాలనీకి, బెస్తగూడెం గ్రామస్తులు రావికుంట పునరావాస కేంద్రాలకు తరలుతున్నారు. వరద ఉధృతి పెరుగుతుండటంతో జనం బెంబేలెత్తుతున్నారు.

పోలవరం: పోలవరంలో గోదావరి నీటిమట్టం శనివారం సాయంత్రానికి స్వల్పంగా పెరిగింది. పోలవరంలో నీటమట్టం 24.027 మీటర్లకు చేరుకుంది. పోలవరం ప్రాజెక్టులోకి వస్తున్న వరద నీటిని ఎప్పటికప్పుడు 48 గేట్ల ద్వారా దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న 11,64,264 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేసినట్లు ఇఇ మల్లికార్జునరావు, డిఇ మాధవరావు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే ఎగువన 33.260 మీటర్లు, స్పిల్‌వే దిగువన 24.900 మీటర్లు నీటిమట్టం నమోదైనట్లు ఇఇలు పి.వెంకటరమణ, మల్లికార్జునరావు తెలిపారు.

మూడో ప్రమాద హెచ్చరిక జారీ

వేలేరుపాడు రూరల్ : వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎక్కడికక్కడ ప్రాజెక్టు నుంచి దిగువకు నీరు వదలడంతో గోదావరి వరద నీరు పెరుగుతూ శనివారం సాయంత్రానికి 53 అడుగులకు చేరుకోవడంతో భద్రాచలం వద్ద అధికారులు మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. గోదావరి పెరుగుతూ తగ్గుతూ ఉండటంతో మండలంలోని ముంపు ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

పలు గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు

గోదావరి వరదల వల్ల మండలంలోని రుద్రమకోట, రేపాక గొమ్ము, మద్ది కట్ల, తాట్కూరు గొమ్ము, తిరుమలపురం, నాళ్లవరం, కొత్తూరు, తూర్పు మెట్ట, బోళ్లపల్లి, తదితర గ్రామాలు అలాగే పెదవాగు ప్రాజెక్టు గండి పడటంతో కోయిదా వెళ్లే మార్గంలోని కట్కూరు ఎ్రతోగు ఎడవల్లి తదితర సుమారు 25 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

నేటి నుంచి ఎపిపిఎస్‌సి డిపార్ట్‌మెంట్ పరీక్షలు

పకడ్బందీగా నిర్వహించాలి : ఆర్‌డిఒ ఖాజావలీ

ప్రజాశక్తి - ఏలూరు

ఎపిపిఎస్‌సి డిపార్ట్‌మెంట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడానికి కృషి చేయాలని ఏలూరు ఆర్‌డిఒ ఎన్ఎస్‌కె.ఖాజావలీ తెలిపారు. ఈ నెల 28వ తేదీ నుంచి నిర్వహించే ఎపిపిఎస్‌సి డిపార్ట్‌మెంట్ పరీక్షల నిర్వహణపై పోలీసు, విద్యుత్, వైద్యశాఖ, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, లైజన్ అధికారులతో కలెక్టరేట్ కార్యాలయంలోని ఆర్‌డిఒ ఛాంబర్‌లో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ ఖాజావలీ మాట్లాడుతూ ఎపిపిఎస్‌సి నిర్వహించే డిపార్ట్‌మెంట్ పరీక్షలను జిల్లాలో ఈ నెల 28వ తేదీ నుంచి ఆగస్టు రెండో తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు 1052 మంది అభ్యర్థులు హాజరవుతారని చెప్పారు. జిల్లాలోని ఏలూరు సమీపంలో ఉన్న వట్లూరులోని సిద్దార్థ క్వెస్ట్ సిబిఎస్‌సి పాఠశాలలో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆబ్జెక్టివ్ టైప్‌లో పరీక్ష పత్రం ఉంటుందన్నారు. ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పరీక్షల సమయామని చెప్పారు. అభ్యర్థులు నిర్దేశించిన పరీక్షా సమయానికి గంట ముందు పరీక్షా కేంద్రానికి హాజరవ్వాలని తెలిపారు. పరీక్షలు రాసే అభ్యర్థులకు రవాణాకు ఇబ్బందులు కలగకుండా ఆర్‌టిసి బస్సులు నడపాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. అభ్యర్థులు ఎపిపిఎస్‌సి జారీ చేసిన హాల్ టికెట్‌తో పాటు, గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. నిరంతరాయంగా కరెంటు ఉండేలా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఒక జనరేటరు కూడా సిద్ధం చేసుకోవాలన్నారు. వికలాంగులు, గర్భిణులు ఉంటే వారు గ్రౌండ్ ఫ్లోరులో పరీక్షలు రాసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. మొబైల్ ఫోన్లు, కాలిక్యులేటర్లు, ఐప్యాడ్, బ్లూటూత్, పేజర్ లేదా ఇంట్రాక్ట్ ప్రోగ్రామింగ్ చేయగల ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రానికి అనుమతి లేదని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, వైద్య శిబిరం, తాగునీరు ఏర్పాటు చేయాలని ఆర్‌డిఒ ఆదేశించారు. అనంతరం వట్లూరులోని సిద్ధార్థ క్వెస్ట్ సిద్ధార్థ సిబిఎస్ పాఠశాలలో నిర్వహించే పరీక్షా కేంద్రాన్ని ఆర్‌డిఒ ఖాజావలీ పరిశీలించారు. ఈ సమావేశంలో ఎపిపిఎస్‌సి సెక్షన్ ఆఫీసర్ ప్రేమకుమారి, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్, లైజన్ ఆఫీసర్, పోలీసు, విద్యుత్, వైద్య శాఖ, రవాణా, మున్సిపాలిటీ, రెవెన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఊరించి.. ఉసూరుమన్పించి..!

గోదావరి వరద రెండు జిల్లాల ప్రజలతో దోబూచులాడుతోంది. అదే సమయంలో కేంద్ర బడ్జెట్ ఊరించి ఉసూరుమన్పించిదనడంలో ఎటువంటి సందేహమూ లేదు.

గోదావరి వరద పెరుగుతూ.. తగ్గుతూ.. మళ్లీ పెరుగుతూ ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. సుమారు పది రోజులుగా గోదావరి వరద జిల్లావాసులతో దోబూచులాడుతోంది. అదే సమయంలో భారీ వర్షాలు జిల్లావాసులను ఉక్కిరిబిక్కిరి చేశాయి. జూన్ ప్రారంభంలో పెద్దగా వర్షాలు లేకపోవడంతో అంతా పరిస్థితి ఎలా ఉంటుందోనని తీవ్ర ఆందోళనకు గురయ్యారు. తర్వాత పరిస్థితుల్లో మార్పులొచ్చినా ఇటీవల కురిసిన భారీ వర్షాలు జనజీవనాన్ని అతలాకుతలం చేశాయి. ఈ వర్షాలతో ఏజెన్సీలో కొండవాగులు పొంగి రాకపోకలను అస్తవ్యస్తం చేయగా, డెల్టాలో పొలాలన్నీ ముంపుబారిన పడ్డాయి. దీంతో రైతులు తీవ్ర నష్టాల పాలయ్యారు. అదే సమయంలో కొవ్వాడ, ఎర్రకాల్వ, తమ్మిలేరు, వెంకయ్యవయ్యేరు తదితర కాల్వలు ఉధృతంగా ప్రవహించడంతో ముంపు సమస్య మరింత తీవ్రమైంది. దీనికితోడు డ్రెయిన్లలో గుర్రపుడెక్క, తూడు పెరిగిపోవడంతో అవి సక్రమంగా ప్రవహించని పరిస్థితి నెలకొంది. వెరసి నారుమళ్లు, నాట్లు ముంపుబారిన పడ్డాయి. అదే సమయంలో గోదావరి వరద ఉధృతి అటు విలీన మండలాల ప్రజలను, ఇటు లంక గ్రామాలవాసులను నిలువునా ముంచింది. దీంతో ఏలూరు జిల్లాలో కుక్కునూరు, వేలేరుపాడు మండలాలు, పశ్చిమగోదావరి జిల్లాలో ఆచంట, యలమంచిలి, నరసాపురం మండలాలు వరద తాకిడికి గురయ్యాయి. పంటలన్నీ పూర్తిగా దెబ్బతినగా కాజ్‌వేలు నీట మునగడంతో రాకపోకలు స్తంభించాయి. దీనికితోడు రుద్రంకోట తదితర గ్రామాల్లోకి నీరు ప్రవేశించడంతో చాలాచోట్ల జనం సమీప కొండలపైకి వెళ్లి తాత్కాలిక నివాసాలు ఏర్పర్చుకున్నారు. జిల్లా ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు విలీన మండలాల్లో పర్యటిస్తూ ఇటు యంత్రాంగాన్ని, అటు ప్రజలను అప్రమత్తం చేయడంతో కొంత నష్టంతోపాటు ప్రజల కష్టాలు కూడా తగ్గాయనే చెప్పొచ్చు.



ఏదేమైనా కూటమి ప్రభుత్వం నిర్వాసితులకు పరిహారం, ప్యాకేజీ, పునరావాసం కల్పిస్తామని ఇచ్చిన హామీ నెరవేరిస్తే విలీన మండలాల్లో ప్రజలకు గోదావరి కష్టాలు తప్పుతాయి. డెల్టాలో గుర్రపుడెక్క, తూడు తొలగింపు యుద్ధప్రాతిపదికన చేపట్టడం తోపాటు వచ్చే వేసవిలోనైనా పూడికతీత పనులు చేపడితే ప్రకృతివైప రీత్యాల నష్టం నుంచి రైతులు ఎంతోకొంత బయటపడే అవకాశం ఉంది.

ఇక కేంద్ర బడ్జెట్ జిల్లావాసులను ఊరించి ఉసూరుమన్పించిందనడంలో ఎటువంటి సందేహం లేదు. కేంద్రీయ విద్యాసంస్థలకు నిధుల కేటాయింపు పెద్దగా లేకపోవడంతోపాటు కొవ్వూరు-భద్రాచలం రైల్వేలైన్, కోటిపల్లి-నర్సాపురం రైల్వేలైన్ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగానే ఉన్నాయి. వాటికి నిధుల కేటాయింపు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదే సమయంలో మచిలీపట్నం-నరసాపురం మధ్య తీరప్రాంతం గుండా రైల్వే లైన్ నిర్మించాలనే ప్రతిపాదన సంతోషకరమే. అయితే చాలాకాలం నుంచి పెండింగులో ఉన్న కోటిపల్లి-నర్సాపురం, కొవ్వూరు-భద్రాచలం లైన్లకే అతీగతీ లేని పరిస్థితుల్లో మచిలీపట్నం-నరసాపురం కొత్త లైన్‌పై ఆశలు అత్యాశేనని జిల్లావాసులు పెదవివిరుస్తున్నారు. ఇక సాగరమాల ప్రాజెక్టులో భాగంగా నరసాపురం-సఖినేటిపల్లి నడుమ నరసాపురం వద్ద వశిష్టగోదావరిపై వంతెన నిర్మాణం, నరసాపురం మండలంలో తీరప్రాంత గ్రామాలు కోతకు గురికాకుండా ప్రత్యేక ప్రాజెక్టు కింద రక్షణ గోడ నిర్మిస్తామని కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్ గతంలో హామీ ఇచ్చారు. తీరప్రాంత కోత నివారణకు చర్యలు చేపడతామని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సైతం ప్రకటించిన నేపథ్యంలో ఆయన సొంత జిల్లా, నిర్మలా సీతారామన్ మెట్టినిల్లు అయిన పశ్చిమ గోదావరిలో తీరప్రాంత కోత నివారణకు నిధులు కేటాయిస్తారేమోనని అంతా ఆశగా ఎదురుచూసినా నిరాశే మిగిలింది. మొత్తం గా కేంద్ర బడ్జెట్ జిల్లావాసులను మరోసారి ఊరించి ఉసూరుమన్పించిందని రాజకీయ పరిశీలకులు సైతం విశ్లేషిస్తున్నారు.

-విఎస్ఎస్‌వి.ప్రసాద్

ప్రతి కుటుంబాన్నీ ఆదుకుంటాం

వరద బాధితులతో మంత్రులు పార్థసారథి, అచ్చెన్నాయుడు, అనిత, రామానాయుడు

ప్రజాశక్తి - కుక్కునూరు రూరల్, వేలేరుపాడు రూరల్



వరద బాధితులతో మాట్లాడుతున్న మంత్రులు

వరదల కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబాన్నీ ఆదుకుంటామని మంత్రుల బృందం తెలిపింది. గోదావరి వరద ముంపునకు గురైన కుక్కునూరు, వేలేరుపాడు మండలలాల్లోని పలు గ్రామాల్లో బాధితులను శనివారం రాష్ట్ర మంత్రులు కింజారపు అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారథి, వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో సాయం అందిస్తుందని, ఆందోళన చెందొద్దని భరోసానిచ్చారు. తొలుత దాచారం ఆర్అండ్ఆర్ కాలనీలోని బాధితులను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ గోదావరి వరదల కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబాన్నీ ఆదుకుంటామన్నారు. బాధితులకు పూర్తి స్థాయిలో సాయం అందేలా చూడాలని, ప్రజల యోగక్షేమాలు తెలుసుకోవాలని తమను సిఎం చంద్రబాబు ఇక్కడకు పంపారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పెదవాగు ప్రాజెక్ట్ మరమ్మతులకు రూ.80 కోట్లతో అంచనాలు రూపొందించగా, గత ప్రభుత్వం తన వాటా చెల్లించకుండా పెడచెవిన పెట్టిందని, దాని ఫలితంగా ఈ దుస్థితి ఏర్పడిందని అన్నారు. పెదవాగు ప్రాజెక్ట్ కారణంగా ముంపుబారిన పడకుండా శాశ్వత పరిష్కార చర్యలు తీసుకుంటామని పార్థసారథి చెప్పారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం బాధితులకు పూర్తిస్థాయిలో సహాయక చర్యలు అందించాలన్నారు. వ్యవసాయ శాఖా మంత్రి కె.అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వరద బాధితులకు పూర్తిస్థాయిలో సహాయం అందించాలని సిఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ వరద ప్రమాదం పూర్తిగా తగ్గేవరకూ బాధితులు పునరావాస కేంద్రాల్లో ఉండొచ్చని, వారికి ఏ సమస్యా రాకుండా అధికారులు చూసుకుంటారని అన్నారు. వరద పూర్తిస్థాయిలో తగ్గిన అనంతరం పునరావాస కేంద్రాల నుండి ఇళ్లకు వెళ్లే ప్రజలకు కుటుంబానికి రూ.3 వేలు చొప్పున ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. రాష్ట్ర హోం శాఖా మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులకు నష్టపరిహారం త్వరితగతిన అందించేందుకు ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. జిల్లా యంత్రాంగం తీసుకున్న ముందస్తు జాగ్రత్త చర్యల కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు కలగలేదన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎస్‌పి కె.ప్రతాప్ శివకిషోర్, జెసి పి.ధాత్రిరెడ్డి, ఎంఎల్ఎలు చిర్రి బాలరాజు, చింతమనేని ప్రభాకర్, జెడ్‌పి సిఇఒ కె.సుబ్బారావు, డిపిఒ తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్ పాల్గొన్నారు. అనంతరం మంత్రుల బృందం కన్నయ్యగుట్టలో గోదావరి వరద ఉధృతిని పరిశీలించింది. బాధితులను పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వరద సాయంగా బియ్యం, నిత్యావసర సరుకులు, రూ.మూడు వేల నగదును బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధికారులతోపాటు కూటమి నేతలు అమరవరపు అశోక్, ములిశెట్టి నాగు, గణేశుల ఆదినారాయణ, ములకలపల్లి నరసింహారావు, సారే బాబ్జి, క్రాంతికుమార్, శాఖమూరి సంజీవులు, కొమ్మన వెంకటేశ్వర్లు, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో వరద బాధితులకు సాయం

ప్రజాశక్తి - కుక్కునూరు



బాధితులకు సాయం అందిస్తున్న సిపిఎం నేతలు

గోదావరి వరదలకు నిరాశ్రయులైన కౌండిన్యముక్తి వరద బాధితులకు సిపిఎం ఆధ్వర్యంలో శనివారం నిత్యావసరాలు, కూరగాయలు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ ఏళ్లు గడుస్తున్నా పోలవరం నిర్వాసితులకు న్యాయం జరగడం లేదన్నారు. గత వైసిపి ప్రభుత్వం, ప్రస్తుత తెలుగుదేశ ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణంపైనే శ్రద్ధ చూపుతున్నాయి తప్ప ఆ ప్రాజెక్టు వల్ల సర్వం కోల్పోయి నిరాశ్రయులవుతున్న నిర్వాసితులకు కల్పించాల్సిన పునరావాసం, ఇవ్వాల్సిన పరిహారం గురించి పట్టించుకోవడం లేదని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి నిర్వాసితులకు రావాల్సిన పరిహారం ఇచ్చి, వారికి కేటాయించిన పునరావాస కాలనీలకు తరలించాలని కోరారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో సిపిఎం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు తెల్లం దుర్గారావు, కుక్కునూరు మండల కార్యదర్శి వై.నాగేంద్రరావు, నాయకులు మేడిపల్లి బాబు, వై.సాయికిరణ్, ఎస్.లక్ష్మణరావు, రమేష్, జంగారెడ్డిగూడెం నేత సూర్యారావు, సిరిబత్తుల సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలు కోరుతూ నేడు, రేపు నిరసనలు

సంయుక్త కిసాన్ మోర్చా సమావేశం పిలుపు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని, కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి నిధుల కేటాయింపు పెంచాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) జిల్లా సమావేశం డిమాండ్ చేసింది. శనివారం స్థానిక అన్నే భవనంలో ఎస్‌కెఎం జిల్లా సమావేశం నిర్వహించారు. రైతాంగ, కార్మిక వ్యతిరేక కేంద్ర బడ్జెట్‌పై ఈ నెల 28, 29 తేదీల్లో నిరసనలు, ఆగస్టు 9న కార్పొరేట్స్ క్విట్ ఇండియా డే నిరసన విజయవంతం చేయాలని సమావేశం పిలుపునిచ్చింది. సమావేశంలో ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, బికెఎంయు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు పి.పెంటయ్య, కాంగ్రెస్ కిసాన్‌సెల్ జిల్లా నాయకులు రాజనాల రామ్మోహన్‌రావు, కెఎస్ఎన్.మూర్తి, ఎపి కౌలురైతుల సంఘం జిల్లా కోకన్వీనర్ వెజ్జు శ్రీరామచంద్రమూర్తి, రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు సున్నా వెంకట్రావు మాట్లాడారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసగించిందని విమర్శించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన అన్నదాతలకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలన్నారు. ఇప్పటికైనా వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించి అన్నదాతలను ఆదుకోవాలని కోరారు.

వెంకటేశ్వరరావు మృతి కళారంగానికి తీరని లోటు

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రజానాట్యమండలి

ప్రజాశక్తి - టి.నరసాపురం

చాట్రాయి మండలం చనుబండ గ్రామానికి చెందిన ప్రముఖ బుర్రకథ కళాకారుడు పొదడపాల వెంకటేశ్వరరావు మృతి కళా రంగానికి తీరని లోటని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రజానాట్యమండలి గౌరవ అధ్యక్షుడు, సీనియర్ బుర్రకథ కళాకారుడు సబ్బి కనకారావు, ఏలూరు జిల్లా ప్రజానాట్యమండలి కన్వీనర్ టివిఎస్.రాజు, ప్రముఖ బుర్రకథ కళాకారుడు వీరమల్ల సత్యనారాయణ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వెంకటేశ్వరరావు సీనియర్ బుర్రకథ ప్రధాన కథకుడు బెనర్జీకి వంతగా రాజకీయ వ్యాఖ్యాతగా వందలాది బుర్రకథలు ప్రదర్శన ఇచ్చి బుర్రకథ కళాకారునిగా కీర్తి ప్రతిష్టలను సొంతం చేసుకున్నారని వారు తెలిపారు. వెంకటేశ్వరరావు అనేకమంది యువకులను సమీకరించి వారందరినీ బుర్రకథ కళాకారులుగా తీర్చిదిద్దారన్నారు. ఆయన బుర్రకథ కళాకారునిగా, కవిగా, రచయితగా అనేక కావ్యాలు, నాటికలు, పాటలు రచించారని తెలిపారు. యువ కళాకారులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దిన వెంకటేశ్వరరావు మృతికి రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ఆర్.కృష్ణబాబు, ప్రజానాట్యమండలి బుర్రకథ కళాకారుడు ఎం.ప్రేమానందం, మహిళా బుర్రకథ కళాకారిణి విభూది రాజేశ్వరి, బచ్చు నందకుమార్, బుర్రకథ కళాకారులు సంతాపం తెలుపుతూ ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

హక్కులను కాపాడడమే న్యాయస్థానాల ముఖ్యఉద్దేశం

జువెనైల్ పోలీసులకు శిక్షణ, అవగాహన

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని ప్రత్యేక జువెనైల్ పోలీసులకు ఒకరోజు శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నప్రసాద్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు మారుతున్న చట్టాలపైన సంబంధిత అధికారులకు అవగాహన కల్పించడమే జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ లక్ష్యమన్నారు. చట్టంతో వైరుధ్యం కలిగిన బాలలకు ఏ విధంగా కౌన్సెలింగ్ నిర్వహించాలని, వారికి అందించాల్సిన సౌకర్యాలపై వివరించారు. అదనపు సీనియర్ సివిల్ జడ్జి కెకెవి.బుల్లి కృష్ణ మాట్లాడుతూ రాజ్యాంగం బాలలకు కొన్ని హక్కులు కల్పించిందని, వాటిని కాపాడటమే న్యాయస్థానాల ముఖ్య ఉద్దేశమని, వాటిని కచ్చితంగా అమలు పరిచే సంబంధిత పోలీసులకు, ఇతర అధికారులకు వీటిపైన పూర్తి అవగాహన కలిగించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఆ అవశ్యకతను గుర్తించి ఇటువంటి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామని తెలిపారు. అదనపు ఎఎస్‌పి స్వరూపరాణి మాట్లాడుతూ న్యాయస్థానాలు ఎప్పటికప్పుడు అందిస్తు న్న అవగాహన సదస్సులకు హాజరు అవ్వడమే కాక వాటిని నిబద్ధతతో అమలుపరిచి సమాజ సేవలో అధికారులు భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి సూర్య చక్రవేణి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అబ్బినేని విజయ్‌కుమార్, న్యాయవాదులు, పోలీస్ అధికారులు, సిడబ్ల్యూసి సిబ్బంది, ఇతర అధికారులు, పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీలో కార్గిల్ విజయ దివాస్

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

భారత్, పాకిస్తాన్ మధ్య జరిగిన కార్గిల్ యుద్ధంలో భారతదేశం విజయం సాధించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆర్జియుకెటి నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు అమరవీరులైన జవానులకు నివాళులర్పించారు. అనంతరం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.

పోలవరంలో అబ్దుల్ కలాం వర్ధంతి

ప్రజాశక్తి - పోలవరం

కీర్తిశేషులు, మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త అబ్దుల్ కలాం తొమ్మిదో వర్ధంతి కార్యక్రమాన్ని పోలవరంలో శనివారం నిర్వహించారు. స్థానిక యువకులు అబ్దుల్‌కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పాఠశాలలో 'అమ్మకి అంకితం'

ప్రజాశక్తి - పోలవరం

పోలవరం మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో పర్యావరణ పరిరక్షణ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా కూటమి నేతలు శనివారం అమ్మకి అంకితం కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం, పరిరక్షణ, కిచెన్ గార్డెన్, బడితోట, ఆర్గానిక్ ఫార్మ్ ఏర్పాటుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలల్లో ఎకోక్లబ్‌లు ఏర్పాటు చేసి విద్యార్థులు, వారి తల్లులతో మొక్కలు నాటించి అమ్మకి అంకితం కార్యక్రమం నిర్వహించారు.

శ్రీరామపురంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - చింతలపూడి

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కె.గోకవరం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.కృష్ణకిషోర్ అన్నారు. మండలంలోని ప్రగడవరం శివారు శ్రీరామపురం గ్రామంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కె.గోకవరం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.కృష్ణకిషోర్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అరుణ, విష్ణు మూర్తి, ఎఎన్ఎం సునీత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆరోగ్య విస్తరణ అధికారి ఎస్‌కె అబ్రార్ హుస్సేన్ వైద్య శిబిరాన్ని సందర్శించి దోమల వ్యాప్తిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు.

అందరూ విధిగా మొక్కలు నాటాలి

ప్రజాశక్తి - ముసునూరు

ముసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్ష సప్తహ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లులచే మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఇన్‌ఛార్జి హెచ్‌ఎం ఎం.ఫ్రాన్సిస్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫ్రాన్సిస్ మాట్లాడుతూ మొక్కలు నాటితే భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని కాపాడగలమన్నారు. ఎంఇఒ బివిఎస్.సుబ్బారావు మాట్లాడుతూవాతావరణ వేడి నుంచి కాపాడుకోవడానికి మొక్కలు నాటి ఈ భూమిని సంరక్షించుకోవాలని విద్యార్థులకు తెలిపారు.

చాట్రాయి :విద్యార్థులు, తల్లిదండ్రులు ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉన్నట్లయితే వ్యాధులకు దూరంగా ఉండొచ్చని ఎఎన్ఎం జరీనా అన్నారు. శిక్ష సప్తహ్ కార్యక్రమంలో భాగంగా ఆరో రోజు తుమ్మగూడెం ఎంపిపిఎస్ ఉర్దూ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంపా వెంకట్రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు, తల్లిదండ్రులకు శనివారం ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.

చింతలపూడి : విద్యార్థులు సాంకేతిక నైపుణ్యం అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అలాగే ప్రతి ఒక్క విద్యార్థి మొక్కలు నాటి వాటిని సరంక్షించాలని ఎంఇఒ కిరణ్ బాబు, ప్రధానోపాధ్యాయులు బాబూరావు అన్నారు. జాతీయ విద్యా విధానం ప్రారంభమై నాలుగేళ్లు పూర్తయినా సందర్భంగా పాఠశాలలో శిక్ష సప్తహ్ కార్యక్రమంలో భాగంగా యర్రగుంటపల్లి పొట్టి మాణిక్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తల్లులతో మొక్కలు నాటారు.

నారాయణరావు మృతికి పలువురి సంతాపం

ప్రజాశక్తి - ఆగిరిపల్లి



నారాయణరావు (ఫైల్)

మండల ఆర్యవైశ్య ప్రముఖులు, వ్యాపార వేత్త మడుపల్లి నారాయణరావు(83) అనారోగ్యంతో విజయవాడలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందారు. ఆయనకు ఒక కుమార్తె, ముగ్గురు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు మడుపల్లి గోపాలకృష్ణ టిడిపి నూజివీడు నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులుగా పని చేస్తున్నారు. నారాయణరావు మృతదేహానికి మండల ఆర్యవైశ్య సంఘ నాయకులు, పలు పార్టీల నాయకులు నివాళు లర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నారాయణరావు అంత్యక్రియలు నేడు నిర్వహించనున్నారు.

సమసిన శ్మశానవాటిక ధ్వంసం వివాదం

ఉంగుటూరు :కొత్త ఉంగుటూరులో బండి దారి పుంత రోడ్డులో క్రిస్టియన్లకు చెందిన శ్మశానవాటిక సమాధులను ఓ భూస్వామి చొరవతో కొందరు బలవంతంగా యంత్రాల సాయంతో క్వారీ చెరువులోకి గెంటేసిన విషయం పాఠకులకు తెలిసిందే. ఆ వివాదం ఎట్టకేలకు శనివారం సర్దుమణిగింది. కంకర అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టరుకు రూ.మూడు వేల జరిమానా విధించినట్లు తహశీల్దార్ కట్టా వెంకట శివయ్య వెల్లడించారు. బాధితులు, భూస్వామి తరపు పెద్దలతో రాజీ పడటంతో కేసును వాపస్ తీసుకోవడంతో ట్రాక్టర్‌కు ఫైన్ విధించామని రెవెన్యూ అధికారులు చెప్పారు. ప్రస్తుతం ఉన్న శ్మశాన వాటిక చుట్టూ పెన్సింగ్ వేయించి భవిష్యత్తులో తమ జోలికి రామని ఆ రైతు కుటుంబ సభ్యులు హామీ ఇవ్వడంతో తామంతా రాజీ పడినట్లు కొత్త ఉంగుటూరు బాధితులు తెలిపారు.

నేరాలు - ఘోరాలు

బస్సు కారు ఢీ కొని నలుగురుకి గాయాలు

ప్రజాశక్తి - ఉంగుటూరు

జాతీయ రహదారి బాదంపూడి వైజంక్షన్ వద్ద శనివారం బస్సు కారు ఢీకొన్న సంఘటనలో నలుగురు గాయపడ్డారు. వాడపల్లి నుంచి విజయవాడ వెళ్తున్న కారు, హైదరాబాదు నుంచి యానం వైపు వెళ్లే ప్రయివేట్ ట్రావెల్స్ బస్సు బాదంపూడి వై.జంక్షన్ వద్ద మలుపు తిరిగి తాడేపల్లిగూడెం రోడ్డులోకి తిరిగే క్రమంలో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారు డ్రైవర్ కె.తేజ, ప్రయాణికులు శ్రీనివాసజ్యోతి, సందీప్, దీపక్‌లు గాయడ్డారు. క్షతగాత్రులను వెనకాలే వస్తున్న మరో కారులో తాడేపల్లిగూడెం ఆసుపత్రికి తరలించారు. బస్సులో ప్రయాణికులు క్షేమంగా ఉన్నారు.

10 మందిపై కేసు నమోదు

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

మండలంలోని గొల్లపల్లి గ్రామం వేంపాడు అగ్రహారంలో శుక్రవారం అర్ధరాత్రి సరిహద్దు వివాదాల నేపథ్యంలో రెండు కుటుంబాల మధ్య గొడవ జరిగింది. దాడులు చేసుకోవడంతో ఇరు కుటుంబాలకు చెందిన తొమ్మిది మంది గాయాలపాలయ్యారు. వారిలో ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో నూజివీడు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు ఇరు కుటుంబాలకు చెందిన పది మందిపై కేసు నమోదు చేశారు.

పాముకాటుతో ఇద్దరు రైతులకు అస్వస్థత

ప్రజాశక్తి - పోలవరం

పాముకాటుతో ఇద్దరు రైతులు అస్వస్థతకు గురయ్యారు. పోలవరం సిహెచ్‌సి వైద్యాధికారి కృష్ణంరాజు తెలిపిన వివరాల ప్రకారం... పట్టిసీమ గ్రామానికి చెందిన పోశిరావు, రామయ్యపేట గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్ పాము కాటుకు గురవ్వగా వారు పోలవరం పోలవరం సిహెచ్‌సిలో చికిత్స పొందారు. ఈ ఏడాది జూన్ నెలలో మూడు పాముకాటు కేసులు, జులై నెలలో 15 పాము కాటు కేసులు నమోదయ్యాయని, వాటిలో 15 కేసులు విషపూరిత పాముకాట్లు కాగా మిగతావి సాధారణ పాముకాటు కేసులని తెలిపారు. ఈ సీజన్‌లో పాములు, విషకీటకాల పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలని సూచించారు.


యువతిని మోసగించిన యువకునిపై కేసు

ప్రజాశక్తి - టి.నరసాపురం

ప్రేమ పేరుతో యువతిని పెళ్లి చేసుకుంటానని మోసగించిన యువకునిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ దుర్గా మహేశ్వరావు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని సున్నపురాళ్లపల్లి గ్రామానికి చెందిన యువతిని అదే గ్రామానికి చెందిన యువకుడు సోడెం నాగరాజు రెండేళ్లుగా ప్రేమిస్తున్నానని వెంటపడి వేధించి శారీరకంగా అనుభవించాడని, ఈ విషయం యువతి కుటుంబీకులు పెద్దలకు చెప్పడంతో 2023 ఆగస్టు నెలలో ఇద్దరికీ పెద్దల సమక్షంలో నిశ్చితార్థం నిర్వహించారు. ఆ తర్వాత యువతిని వివాహం చేసుకోనని నాగరాజు బెదిరించాడని బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. జీలుగుమిల్లి సిఐ టి.క్రాంతికుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలని వినతి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్



వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు

భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని, ఖరీఫ్ సాగుకు అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం రూ.20 వేలు రైతులకు వెంటనే అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కమిటీ కోరింది. శనివారం సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (ఎడిఎ) శైలజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో వేలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిని అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టాలు వెంటనే నమోదు చేసి ఎకరాకు రూ.15 వేలు పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. నష్టపోయిన రైతులకు ఎరువులు, విత్తనాలు ఉచితంగా అందించాలని కోరారు. అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం రూ.20 వేలు ఈ ఖరీఫ్ నుండి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కౌలురైతులందరికీ అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం పథకం వర్తింపజేయాలన్నారు. 2023లో మిచాంగ్ తుపాన్ వల్ల, కరువు వల్ల పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే బీమా, పరిహారం అందించాలన్నారు. కౌలు రైతులందరికీ భూయజమాని సంతకంతో నిమిత్తం లేకుండా పంట సాగుదారు హక్కు పత్రాలు అందించి వడ్డీ లేని పంట రుణాలు బ్యాంకులు మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. గత తెలుగుదేశ ప్రభుత్వం రుణమాఫీ అమలు కాక వన్‌టైం సెటిల్‌మెంట్ విధానంలో అప్పు చెల్లించిన కౌలు రైతులకు బ్యాంకుల నుండి రుణాలు ఇప్పించాలన్నారు. రైతు సేవా కేంద్రాల్లో ఎరువులు, పురుగుమందులు రైతులకు అందుబాటులో ఉంచాలని కోరారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు సున్నా వెంకట్రావు, గంటి శ్రీనివాసరావు, కౌలురైతు సంఘం జిల్లా కోకన్వీనర్ వెజ్జు శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో గర్భిణులకు, బాలింతలకు ఆహారం

జంగారెడ్డిగూడెం టౌన్ : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో ముంపునకు గురైన గ్రామాల్లో గర్భిణులకు, బాలింతలకు, బిడ్డలకు అంటువ్యాధులు సోకకుండా ప్రభుత్వం జంగారెడ్డిగూడెం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో చేర్చి వైద్యసేవలు అందిస్తోంది. ఈ క్రమంలో వారికి రాత్రి పూట భోజనం అందించే భాధ్యతను ఇటీవల రోటరీ క్లబ్ జంగారెడ్డిగూడెం అధ్యక్షులుగా భాధ్యతలు చేపట్టిన ఊడా రాంగోపాల్ (గోపీ) సారధ్యంలో కార్యదర్శి బవిరిశెట్టి హనుమాన్ తిలక్‌తో కూడిన రోటరీ క్లబ్ కార్యవర్గం చేపట్టింది. మొదటిరోజు రోటరీ పూర్వ కార్యదర్శి జవ్వాజి ఉమా వెంకటేష్, రెండోరోజు స్థానిక చరిత హాస్పిటల్ అధినేత వందనపు ప్రేమ్ చంద్ వితరణతో అందించారు. ఈ సందర్భంగా ఊడా రాంగోపాల్ మాట్లాడుతూ వరద తగ్గి సాధారణ పరిస్థితులు నెలకొని తిరిగి వీరు వారి వారి ఇళ్లకు సురక్షితంగా వెళ్లేవరకు సామాజిక బాధ్యతగా రోటరీ నుంచి దాతల సహకారంతో ఆహారం అందిస్తామన్నారు. సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. అసిస్టెంట్ గవర్నర్ దాకారపు కృష్ణ, రోటరీ సభ్యులు వీరిని అభినందించారు.

విద్యారంగంలో సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

యుటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపులో భాగంగా విద్యారంగ సమస్యలపై యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌కు శనివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముస్తఫా ఆలీ, జిల్లా కార్యదర్శి ఆర్.రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వం అమలు జరిపిన విద్యారంగ సంస్కరణ ఫలితంగా రాష్ట్ర విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులు విశ్వాసం కోల్పోతున్నారని, పాఠశాలలు నిర్వీర్యం అయిపోతున్నాయని, పరిస్థితులు విషమించక ముందే ప్రభుత్వం మేల్కొని పరిస్థితులు చక్కదిద్దాలని కోరారు.

ట్రిపుల్ ఐటీలో ముగిసిన మొదటి కౌన్సెలింగ్

నూజివీడు టౌన్ :ఆర్జియుకెటి 2024- 25 విద్యా సంవత్సరానికి సంబంధించి నాలుగు క్యాంపస్‌లలో మొదటి జనరల్ కౌన్సెలింగ్ పూర్తయింది. నూజివీడు క్యాంపస్‌కు 1035 మంది హాజరవ్వగా 883 మంది ప్రవేశం పొందారు. ఆర్‌కె వ్యాలీ క్యాంపస్‌కు 1035 మందిలో 858, ఒంగోలు క్యాంపస్‌కు 1035 మందిలో 792, శ్రీకాకుళం క్యాంపస్‌కు 1035 మందిలో 863 మంది ప్రవేశం పొందారు. నాలుగు క్యాంపస్‌లలో కలిపి 4140 మందిలో 3396 మంది ప్రవేశం పొందారు.

వైస్ ఛాన్స్‌లర్ డైరెక్టర్లను నియమించాలి

నూజివీడు టౌన్ :ట్రిపుల్ ఐటీలో వైస్ ఛాన్స్‌లర్, డైరెక్టర్లను నియమించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శివారెడ్డి, రాష్ట్ర కోశాధికారి సాయికుమార్, రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ ప్రీతి డిమాండ్ చేశారు. వారు నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్‌లో సరైన భోజనాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని డైరెక్టర్‌కు విద్యార్థులు చెప్పినా పరిష్కరించడంలేదన్నారు. అనంతరం డైరెక్టర్, ప్రొఫెసర్ చంద్రశేఖర్‌ను కలిసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయాలు

టి.నరసాపురం :ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే కందిపప్పు, బియ్యం విక్రయించాలని డిప్యూటీ తహశీల్దార్ ఉదయ్ తెలిపారు. జిల్లా పౌరసరఫరాల అధికారి ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో టి.నరసాపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన కందిపప్పు, బియ్యం విక్రయ కేంద్రాన్ని శనివారం డిటి ఉదయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో టి.నరసాపురం, మక్కినవారిగూడెం, బొర్రంపాలెం గ్రామాల్లో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు బియ్యం, కందిపప్పు విక్రయించే కేంద్రాలను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - ముసునూరు

సీజనల్ వ్యాధుల నుంచి విద్యార్థులను కాపాడటానికి ముసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరోగ్యం-పరిశుభ్రత అంశాలపై అవగాహన తరగతులను నిర్వహించినట్లు ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు ఎం.ఫ్రాన్సిస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ షకీనా మాట్లాడుతూ వర్షాకాలంలో వస్తున్న వ్యాధుల పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలన్నారు.

విద్యార్థులకు హోమియో మాత్రలు పంపిణీ

ప్రజాశక్తి - చింతలపూడి

చింతలపూడి తాలూకా ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అల్లిపల్లి గ్రామంలోని హైస్కూల్ విద్యార్థులకు డెంగీ, చికెన్‌గున్యా, మలేరియా వ్యాధులు రాకుండా ప్రగడవరం హోమియో వైద్యాధికారి మాధవి ఉచితంగా హోమియో మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోఎన్‌జిఒ నాయకులు అబ్రార్ హుస్సేన్ పాల్గొన్నారు.

'రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీసిన వైసిపి'

ఏలూరు సిటీ : రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గత వైసిపి ప్రభుత్వం పూర్తిగా దెబ్బ తీసిందని, ఆ పార్టీ ప్రజాప్రతినిధులు చేసిన దోపిడీలు రాష్ట్ర ప్రజల పాలిట శాపాలుగా మారాయని ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి చంటి అన్నారు. అమరావతిలోని అసెంబ్లీలో ఐదు రోజుల పాటు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లోని కీలక అంశాలను ఎంఎల్‌ఎ బడేటి చంటి ఆయన క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. సొంత ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేసిన వైసిపి ప్రజాప్రతినిధులు రాష్ట్రానికి రూ.9.54 కోట్ల అప్పుల భారాన్ని మిగిల్చారన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం ప్రతి అంశాన్ని ప్రజలకు అసెంబ్లీ సాక్షిగా విపులీకరించిందని, రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో పయనింపజేసే ప్రణాళికలతో ముందుకెళ్తామని చెప్పారు.

మృతికి కారకులను శిక్షించాలని ధర్నా

కలిదిండి :మండలంలోని సానారుద్రవరం గ్రామానికి చెందిన విన్నకోట రామకృష్ణ మృతికి కారకులైనవారిని శిక్షించాలని గ్రామ రహదారిపై బంధువులు, గ్రామస్తులు ధర్నా చేపట్టారు. పలువురు తన భర్త రామకృష్ణను ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేయడం వల్లే ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని మృతుని భార్య ఆరోపించారు. రామకృష్ణ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని నాయకులు నచ్చచెప్పడంతో ధర్నా విరమించారు.

దేవదాయ ధర్మదాయశాఖ

ఖాళీస్థలంలో వ్యాపారం చేసుకొను లైసెన్సు హక్కునకు టెండరు కం-బహిరంగ వేలం ప్రకటన

దేవదాయ ధర్మదాయ శాఖ, తూర్పుగోదావరి జిల్లా, పెరవలి మండలం, తీపర్రు గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఏకాదశి ముఖి ఆంజనేయ స్వామి వారి దేవస్థానమునకు చెంది ఏలూరు జిల్లా, ఏలూరు మండలం మరియు పట్టణం పవరుపేటలో గల డోర్ నెం. 22బి-3-10లో గల 563 చ॥గ॥ల ఖాళీ స్థలమును ఈ దిగువ తెలిపిన ప్రకారం వ్యాపారము చేసుకొను లైసెన్సు హక్కునకు ది. 05.08.2024వ తేదీ ఉదయం గం.10.00లకు దేవదాయ ధర్మదాయ శాఖ, ఏలూరు తనిఖీదారు వారి సమక్షమున ఏలూరు నగరములో గాదె వారి వీధిలో (వసంత మహల్ ప్రక్కవీధి) జిల్లా దేవదాయ శాఖాధికారి, మరియు శ్రీయుత సహాయ కమీషనరు వారి కార్యాలయము నందు బహిరంగ వేలము వేయబడును. కావున ఆసక్తి గలవారు పాటలో పాల్గొనవలసినదిగా కోరుచున్నాను.

వ.నెం.	వివరం	విస్తీర్ణం చ॥గ॥లు	ధరావత్తు సొమ్ము	లీజు కాలపరిమితి	సమయం
1.	డి.నెం.22బి-3-10, పవరు పేట, 14వ డివిజన్, కార్ల్‌మార్క్స్ వీధి	563 చ॥గ॥లు	రూ.20,000/-	ఆక్షన్ అప్రూవల్ తేదీ నుండి 3 సంవత్సరముల కాలపరిమితికి	05.08.2024 ఉదయం॥ 10:00 గం॥లకు

ముఖ్య షరతులు

1. ఈ వేలం హిందూ దేవదాయ ధర్మదాయ శాఖ అధికారులు ఉత్తర్వులకు లోబడి అర్చక మరియు సింగిల్ ట్రస్టీ వారిచే నిర్వహించబడుచున్నది.
2. పాటలో పాల్గొనదలచిన ప్రతీ పాటదారుడు పాటకాలమందు పై ధరావతు సొమ్ము చెల్లించి పాటలో పాల్గొనే నిర్ణయం. పాట దరిమిలా హెచ్చుపాటదారుని ధరావతు తప్ప మిగిలిన వారి ధరావతులు వాపస్ చేయబడును. దీనికి వడ్డీ ఇవ్వబడదు.
3. హెచ్చుపాటదారుడు 6 మాసముల అద్దె డిపాజిట్‌గా పాట అయిన వెంటనే చెల్లించే నిర్ణయం.
4. ఖాళీ స్థలము హెచ్చుపాటదారుడు సదరు స్థలములో వ్యాపారం చేసుకొనుటకు అనుకూలంగా తాత్కాలికంగా షెడ్డు నిర్మాణం చేసుకొనవలెయును. లీజు కాలపరిమితి అయిన దరిమిలా సదరు షెడ్ వదిలి వెళ్ళే నిర్ణయం.
5. ఇతర వివరములకు ఈ దిగువన ఉదహరించిన వారిని సంప్రదించవచ్చును.

సం// ఏ.సత్యనారాయణ, అర్చక & సింగిల్ ట్రస్టీ
ఏకాదశ ముఖి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం
తీపర్రు. ఫోన్: 8499099499, 9490676903

తీపర్రు
ది.26.07.2024

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు వారి దివ్య సముఖమునకు

I.P.No.9/2024

Between:
1. యాతం దుర్గ
2. యాతం సాయిగీత ...పిటీషనరు

మరియు

ఆకుల శ్రీను వగైరా ...రెస్పాండెంట్స్

ఇందుమూలముగా ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్సు అయిన యాతం దుర్గ, మరియు యాతం సాయిగీతలు ఆకుల శ్రీను మున్నగు వారిపై **ది.10-05-2024వ తేదిన** రుణ ఎగవేత పిటీషనును దాఖలు చేసియున్నారు. కావున సదరు పిటీషను పై ప్రజానికానికి ఎటువంటి అభ్యంతరములు మరియు ఆక్షేపణలు ఉన్న ఎడల I.P. No. 9/2024 కు వాయిదా **ది.14-08-2024వ తేదిన** కలదని మీ అభ్యంతరములు మరియు ఆక్షేపణలు శ్రీ కోర్టు వారి ఎదుట **ఉదయం 10-30 ని॥లకు** స్వయముగా గాని, లేక వకీలు ద్వారా గాని, హాజరయి తెలియజేయవలసినదిగా ఈ జనరల్ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

P.V. SATYANARAYANA
Advocate,
Tadepalligudem.
Cell: 9963346059

తాడేపల్లిగూడెం
తేది:13-08-2024

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు వారి దివ్య సముఖమునకు

I.P.No.8/2024

Between:
కంచర్ల దేవి ...పిటీషనర్

మరియు

జోగు శ్రీనివాసరావు వగైరా ...రెస్పాండెంట్స్

ఇందుమూలముగా ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింటు అయిన కంచర్ల దేవి జోగు శ్రీనివాసరావు మున్నగు వారిపై **ది.09-05-2024వ తేదిన** రుణ ఎగవేత పిటీషనును దాఖలు చేసియున్నారు. కావున సదరు పిటీషను పై ప్రజానికానికి ఎటువంటి అభ్యంతరములు మరియు ఆక్షేపణలు ఉన్న ఎడల I.P. No. 8/2024 కు వాయిదా **ది.05-08-2024వ తేదిన** కలదని మీ అభ్యంతరములు మరియు ఆక్షేపణలు శ్రీ కోర్టు వారి ఎదుట **ఉదయం 10-30 ని॥లకు** స్వయముగా గాని, లేక వకీలు ద్వారా గాని, హాజరయి తెలియజేయవలసినదిగా ఈ జనరల్ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

P.V. SATYANARAYANA
Advocate,
Tadepalligudem.
Cell: 9963346059

తాడేపల్లిగూడెం
తేది:4-08-2024

మహారాజశ్రీ జంగారెడ్డిగూడెం జూనియర్ సివిల్ జడ్జి కమ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్, జంగారెడ్డిగూడెం

O.S.No.183/2021

1. Sri Shaik Mahaboobjani ...Petitioner/Plaintiff

Vs

2. Sri Tiparthi Gruha Murthy ...Respondent/Defendant

కు:
ప్రతివాది : తిపర్తి గృహమూర్తి, సుబ్రహ్మణ్యం, గ్రామపంచాయితీ, ఉద్యోగి, కొప్పర్రు గ్రామం, నరసాపురం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.

ఈ నంబరు దావాలో శ్రీకోర్టు వారు మీకు దావా సమన్సు రిజిష్టరు పోస్టు ద్వారాను, కోర్టు వారి ద్వారాను ఎన్నిమార్లు పంపించినను మీరు బుద్ధిపూర్వకంగా తీసుకోకుండా Avoid చేయుచున్నందున శ్రీ జంగారెడ్డిగూడెం జూనియర్ సివిల్ జడ్జి కమ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్, జంగారెడ్డిగూడెం వారి అనుమతితో పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది. ది.5-8-2024 తేదీ సమయం గం.10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా మీ తరపున న్యాయవాది వారి ద్వారా గాని శ్రీకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను.

కోర్టు వారి అనుమతితో
మోదేపల్లి నాగులు, న్యాయవాది,
జంగారెడ్డిగూడెం
జంగారెడ్డిగూడెం
తేది. 27-7-2024 సెల్: 9640719598

CHANGE OF NAME

I, **REGANI ANURADHA**, W/o BULLI ABBULU, D.No. 31-6-15, Eluri vari Street, Tanuku, West Godavari Dist - 534211, AP. have changed my name from **UM ANURADHA GADI** (Old Name) to **REGANI ANURADHA** (New Name).
Hence Forth Iam being called as **REGANI ANURADHA**. (new name) forall Purpose.

పాస్‌పోర్టు పోయినది

పశ్చిమగోదావరి జిల్లా, వీరవాసరం మండలం, కోణితివాడ గ్రామం, డోర్ నెం: 1-161/1 నివాసి నవిరి చెంచులక్ష్మి, W/o గోసరి అను నేను ది.01-07-2024వ తేదీన నా స్వగృహం అయిన కోణితివాడ నుండి నౌడూరు సెంటరుకు పాస్‌పోర్టు జిరాక్స్ తీయించునిమిత్తం వెళ్ళుచుండగా దారి మధ్యలో నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు పడిపోయింది. నేను నా పాస్‌పోర్టు ది.02-06-2015వ తేదీన M 9520932 వైజాగ్ లో పొందియున్నాను. నేను ఎంతవెతికిన దొరకలేదు. కాబట్టి నా పాస్‌పోర్టు ఎవరికైనా దొరికినచో ఈక్రింది అడ్రస్‌ను తెలియజేయగలరు.

నవిరి చెంచులక్ష్మి
W/o: గోసరి
కోణితివాడ గ్రామం, వీరవాసరం మండలం
Mobile: 7893189846

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు తాడేపల్లిగూడెం

H.M.O.P.No.46/2024

మధ్య
గంధం శ్రీను శివయ్య S/o గంధం నరసింహారావు, హిందూ, మేల్, 37 సం.లు, వ్యవసాయ కూలీ, R/o డోర్ నెం. 4-36, పంచాయితీ వీధి, పంచాయితీ కార్యాలయం వద్ద, పెదనిండ్రకొలను గ్రామం, నిడమర్రు మండలం, ఏలూరు జిల్లా -534195, సెల్: 95338 31232 ...పిటీషనర్

Vs

గంధం @ మోటూరి రామతులసి W/o గంధం శ్రీను శివయ్య, D/o మోటూరి వెంకటేశ్వరరావు, హిందూ, స్త్రీ, గృహిణి, వయస్సు 26 సం.లు, R/o డోర్ నెం. 3-95, కాపుల వీధి, వంగూరు గ్రామం, పెదవేగి మండలం, ఏలూరు జిల్లా -534002, సెల్: 94922 65067 ...రెస్పాండెంట్

పిటీషనరు తరపు వేసిన పత్రికా ప్రకటన U/ఆర్డర్ 5 రూలు 20 సీపీసీ ప్రకారం

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

పై నెంబరు H.M.O.P. లో రెస్పాండెంటు అయిన మీకు కోర్టువారి నుండి H.M.O.P. సమన్లు పంపినా మీరు అందుకోనందున సదరు నోటీసు సబ్‌సిస్ట్యూట్ సర్వీసునిమిత్తం ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.కావున మీరు **ది.5-08-2024వ తేది ఉదయం 10-30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ, హాజరు అయి సమాధానం తెల్పవలెను. లేనియెడల మీపై కోర్టు వారు పరోక్షమున తీర్మానం చేసి తదుపరి ఉత్తర్వులు జారీ చేయుదురు అని యిందుమూలంగా తెలియజేయడమైనది.

శిరిగినీడి విజయకృష్ణ
అడ్వకేటు అండ్ నోటరీ,
మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్
తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం
తేది:26-07-2024

ప్రకటన

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), భీమవరం వారి కోర్టులో

O.S.No.39/2023

[illegible]

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL (HONBLE PRINCIPAL Dist JUDGE FAMILY COURT), ELURU.

M.V.O.P.230/2023

Between:
Garikipati Rambabu & Others ...Petitioners

And

Mucchika Posibabu & Others ...Respondents

పై నెంబరు గ్రంథంలో R1 Mucchika Posi Babu, S/o.Ganga Raju, R/o.Vankavarigudem Village of Jeelugumilli Mandal, W.G.District. అను వారికి నోటీసులు అమలు కొరకు పైకోర్టు వారి ఎదుట **ది.23-08-2024 ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని ప్లీడరు ద్వారా గాని హాజరు అయి తమ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల తమ పరోక్షమున సంగతులు తీర్మానించెదరు. (శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కె.వి.వి.సూర్యనారాయణరెడ్డి
ది.18-7-2024 అడ్వకేట్, ఏలూరు.
ఏలూరు. సెల్: 9959312346

ప్రకటన

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), భీమవరం వారి కోర్టులో

I.A.No.1300/2023 in O.S.No.39/2023

[illegible]

భీమవరం
తేది. 24-7-2024

ప్రకటన

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), భీమవరం వారి కోర్టులో

I.A.No.1299/2023 in O.S.No.39/2023

[illegible]

భీమవరం
తేది. 24-7-2024

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు వారి దివ్య సముఖమునకు

I.P.No.17/2023

Between:
పచ్చిపులుసు బలరామకృష్ణ ...పిటీషనర్

మరియు

గడ్డిపోగుల నాగలక్ష్మి వగైరా ...రెస్పాండెంట్స్

పై నెంబరు పిటీషను గ్రంధములో నా క్లయింటు పచ్చిపులుసు బలరామకృష్ణ అను వ్యక్తి గడ్డిపోగుల మంగపతి అను వారిపై **ది.01-08-2024వ తేదిన** క్రెడిటర్ ఐ.పి. దాఖలు చేయగా శ్రీ కోర్టు వారి ద్వారా అనేక పర్యాయములు నోటీసు అమలు నిమిత్తమై రిజిష్టరు పోస్టు ద్వారా మరియు కోర్టు ద్వారా అనేక పర్యాయములు సమన్లు పంపినప్పటికిన్ని మీరు తీసుకోనందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సబొసిట్యూట్ సర్వీసు నిమిత్తమై శ్రీ కోర్టు వారు ఈ పత్రికా ప్రకటన ద్వారా నేను గడ్డిపోగుల మంగపతి లను మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటీషనుల I.P.No. 17/2023 మీ యొక్క హాజరు నిమిత్తమై **ది.01-08-2024వ తేదిన** మీరు స్వయముగా గాని, లేక వకీలు ద్వారా గాని, **ఉదయం 10-30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరయి మీ యొక్క మీ ఆక్షేపణలు తెలియపరుచుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

P.V. SATYANARAYANA
Advocate,
Tadepalligudem.
Cell: 9963346059

తాడేపల్లిగూడెం
తేది:31-07-2024

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR JUDGE: RANGA REDDY DISTRICT AT: L.B. NAGAR

O.S. No. 510 of 2022

Between:-
M/s. Mahesh Fats & Oil Limited' ...Plaintiff

A N D

1. M/s. Nexus Well – Hope Agritech International Limited, Rep by its Director, Goluguri Radha, Having its registered office at: Plot No. 62, Survey No. 137, Nagole Village, Mamatha Nagar Colony, Nagole Hyderabad.
2. Mrs. Goluguri Radha, Additional Director: M/s. Nexus Well-Hope Agritech International Ltd, R/o. F-8, Shiridi Sai Apt, Bhimavaram, West Godavari, A.P.
3. Mr. Goluguri veera Venkata Naga Satya Prabha, Director M/s. Nexus Well -Hope Agritech International Ltd, R/o. H. No. 26-8-28, Shiridi Sai Apt, 2 nd Floor, S-1, Bhimavaram, West Godavari District, A.P.

...Defendants

NOTICE

Please take notice that the above named Plaintiffs have filed the above suit for recovery of money, and the same is posted on 06-08-2024. You are required to appear before the above said Hon'ble court either in person or through Advocate on **06-08-2024** at **10.30** A.M. failing which you will be set exparte and the matter will be decided on the material available.

By the Order of the Court

Pawan Kumar Agarwal
Advocate
Counsel for the Plaintiff
Phone: 9246530236